RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 247 బుధవారం, సెప్టెంబర్ 23, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

బెస్ట్ కార్పొరేషన్‌గా నల్లగొండను

తీర్చిదిద్దుతాం



నీలగిరి, సెప్టెంబర్ 22 :

నల్లగొండ కార్పొరేషన్‌లో అన్ని సౌకర్యాలు కల్పించి స్మార్ట్ సిటీగా తీర్చి దిద్దడమే కాక బెస్ట్ కార్పొరేషన్ అవార్డు కూడా అందుకుంటామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రం లోని తన క్యాంపు కార్యాలయం ఇందిరాభవన్ వద్ద నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో పరిశు ధ్రతకు సంబంధించి కోటి 1 లక్ష రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు వెట్టింగ్ మెషిన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇటీవల నల్లగొండ కార్పొరేషన్ స్వచ్ఛ అవార్డు అందుకుందని, నూతనంగా ఏర్పాటైన నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజలకు అన్ని రకాల సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతున్నదని తెలిపారు. ముఖ్యంగా 24 గంటలు తాగునీరు అందించేందుకు రూ.83 కోట్లతో టెండర్లు పిలవడం జరిగిం దన్నారు.నల్లగొండ కార్పొరేషన్‌లో ఎస్ డి ఎఫ్ నిధులతో 63 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని, అలాగే తక్కిన డివిజన్లలో కూడా రోడ్లతో పాటు, డ్రైన్లు నిర్మిస్తామని, 6 నెలల్లో ఎస్‌టీపీ పూర్తి చేయను న్నట్లు మంత్రి తెలిపారు. నల్లగొండ కార్పొరే షన్‌కు అన్ని రకాల నిధులను తీసుకువచ్చి అభి వృద్ధి చేసి ఉత్తమ కార్పొరేషన్ అవార్డు తీసుకుం టామనే నమ్మకం తమకున్నట్లు మంత్రి తెలి పారు. నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో రూ. 900 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేప ట్టామని, అలాగే డ్రైనేజీ, ఎస్ టి పి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, ఆర్ అండ్ బి అధికారులు, పాల్గొన్నారు.

దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే

ప్రభుత్వ లక్ష్యం

- దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.
- ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు.
- అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



హైదరాబాద్ :దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్ రెడ్డి దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం లబ్ధిదారులు దళితులేనని అన్నారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.చదువు, క్రీడలపైపు ప్రోత్సహించాలి సన్నబియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందిస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అత్యాచార బాధితులకు పరిహారాన్ని గ్రీన్‌ఛానల్ ద్వారా విడుదల చేయిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలను చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరమ్మను ఇప్పటికీ మరిచిపోలేదని, 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదని కొనియాడారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, బడ్జెట్?లో జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ప్రభుత్వం ఈ వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి తెలంగాణలో సన్న బియ్యం అందిస్తున్నామని, సన్న బియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందించగ లుగుతున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని, బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్?తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్?లో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నానని వెల్లడించారు.

కొత్త పెన్షన్లపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు..

దసరాకు ముందే పంపిణీ!



హైదరాబాద్, సెప్టెంబర్ 22:

తెలంగాణలో కొత్త పెన్షన్లపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్‌లో కొత్త పెన్షన్ల ప్రారం భానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దసరా పండుగకు ముందే అర్హులైన లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు అందేలా చూడాలని సూచించారు. క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశిం చారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్‌కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.ఒంటరి మహిళలు, వితంతు వులకు పూర్తి స్థాయిలో పెన్షన్లు అందజేయాలని మంత్రి సూచించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పెన్షన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దసరా నాటికి కొత్త పెన్షన్ల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అర్హు లైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

ఏపీ పట్టణాలకు కొత్త కళ.. రూ.11,359 కోట్ల భారీ

అభివృద్ధి పనులకు శ్రీకారం



ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 22

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పట్టణాల రూపురేఖ లను సమూలంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) విధానంలో రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం నుంచి లాంఛనంగా ప్రారంభిం చనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని 106 నియోజకవ ర్గాల పరిధిలో ఉన్న 123 మున్సిపాలిటీల్లో ఏకకాలంలో పనులు మొదలు కానున్నాయి. ఈ మెగా ప్రాజె క్టులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.7,469 కోట్లు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొ ఒషన్ (జీవీఎంసీ) పరిధిలో ప్రత్యేకంగా రూ.3,890 కోట్ల విలువైన పనులను చేపట్టనున్నారు. ఈ నిధులతో ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిం చారు. ఇందులో భాగంగా రోడ్ల నిర్మాణానికి రూ.4,656 కోట్లు, సెంట్రల్ మీడియన్ల ఏర్పాటుకు రూ.88 కోట్లు, కొత్త స్ట్రీట్ లైటింగ్ కోసం రూ.247 కోట్లు, పార్కుల అభివృద్ధికి రూ.509 కోట్లు కేటాయించారు. ఈ కార్యక్ర మం పూర్తయితే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,165 కిలోమీటర్ల రోడ్లు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల మేర స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజ్ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తాయి.పట్టణ స్థానిక సంస్థలపై ఒకేసారి ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పనులను హెచ్ఏఎం పద్ధతిలో అమలు చేస్తోంది.

చిన్న పిల్లల మరణాలకు సీఎం రేవంత్ రెడ్డే

బాధ్యత వహించాలి



అదిలాబాద్ జిల్లా :రిమ్స్ హాస్పిటల్‌లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దుర్ఘటనలో ఇంకా 23 మంది పసిపిల్లలు గాయపడిన నేపథ్యంలో వెంటనే మెరుగైన చికిత్స అందించి వారి ప్రాణాలు కాపాడాలన్నారు. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగి, అభంశు భం తెలియని పిల్లలు అన్యాయంగా బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేసిన సీఎం రేవంత్ రెడ్డే ఈ సంఘటనకు పూర్తి బాధ్యత వహించాలన్నారు.రిమ్స్ హాస్పిటల్‌లో నెలకొన్న దుస్థితులపై అనేకసార్లు బీఆర్ఎస్ జిల్లా నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించినా మొద్దునిద్ర పోయిన రేవంత్ సర్కారులో కనీస చలనం కనిపించలేదు. అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా లోపించడం, కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుం దన్నారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ దవాఖానల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో తనిఖీ చేయించి ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రేవంత్ సర్కారు చేతకానితనం వల్ల తమ పసిపిల్లలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియాచెల్లించిఆదుకోవాలనిడిమాండ్ చేశారు.

ఆదిలాబాద్ రిమ్స్‌లో ఘోర విషాదం అగ్నిప్రమాదంలో

ఇద్దరు పసికందుల మృతి

- ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం
- ఎస్ఎన్‌సీయూ వార్డులో మంటలు చెలరేగి ఇద్దరు శిశువుల మృతి
- 28 మంది చిన్నారులను సురక్షితంగా కాపాడిన సిబ్బంది
- షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా
- ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి, విచారణకు ఆదేశం



ఆదిలాబాద్ :తెలంగాణలోని ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో సోమవారం అర్ధరాత్రి ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)లో అగ్నిప్రమాదం జరగడంతో ఇద్దరు నవజాత శిశు వులు మరణించారు. అప్రమత్తమైన సిబ్బంది వార్డులోని మరో 28 మంది చిన్నారులను సురక్షితంగా బయటకు తరలించడంతో పెను ప్రమాదం తప్పింది.సోమవారం రాత్రి సుమారు 11:50 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఎయిర్ కండిషనర్ (ఏసీ)లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. కొద్దిసేపట్లోనే వార్డు మొత్తం దట్టమైన పొగ, అగ్నికీలలతో నిండిపోయింది. అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు తర్వాతే స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

జన్వాడ ఫాంహౌస్..

నాలాపై కట్టిన అక్రమ నిర్మాణమే

రంగారెడ్డి జిల్లా: శంకర్‌పల్లి మండలం జన్వాడలోని వివాదాస్పద ఫాంహౌస్‌ను (కేటీఆర్ ఫాంహౌస్ గా ఆరోపణలు) కాంగ్రె స్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల బృందం నేరుగా పరిశీ లించారు. ఈ సందర్భంగా అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగి కాంగ్రెస్ బృందా న్ని అడ్డుకునేందుకు ప్రయత్నించ డంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థి తిని అదు పులోకి తెచ్చారు. ఈ పరిశీలన అనంతరం మాట్లాడిన నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమా ర్ రెడ్డి... జన్వాడ ఫాంహౌస్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, మురుగునీటి కాలువ (నాలా) పైనే ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టారని ఆరోపణలు చేశారు.

ఏపీలో రైతుల కేరింతలు.. తెలంగాణలో

రైతుల ఆక్రందనలు



హైదరాబాద్ : విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో ప్రభుత్వం ఫెయిల్ అయిందని.. యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తి సామర్థ్యం 4 వేల మెగా వాట్లకు 400 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ విజన్ తో దేశంలో ఎక్కడా లేని విధంగా యాదాద్రి అల్ట్రా మెగా ధర్మల్ పవర్ ప్లాంట్ ను నిర్మించారు. యాదాద్రికి జీ10, జీ11 క్వాలిటీ కోల్ కావాలి. కానీ జీ13,జీ14 క్వాలిటీ కోల్ వాడు తున్నారు. బొగ్గు వాడకంలో నాణ్యతా లోపం ఉంది. కొత్తగూడెంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. భద్రాద్రిలో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉంటే ఈ రోజు బొగ్గు కొరత ఎందుకు ఏర్పడుతుంది. ఈ నిల్వలు ఎక్కడ అని ప్రశ్నించేందుకు నేను క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళితే పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డా రు.రాష్ట్ర విభజన సందర్భంగా 1600 మెగావాట్ల విద్యుత్ ఎన్.టి.పి.సి ద్వారా ఇస్తా మని చెప్పారు. మేము తొలివిడతగా ఎన్టీపీసీ 800 మెగావాట్ల కేంద్రాన్ని స్థాపించేలా చర్యలు తీసుకుని పవర్ తీసుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వద్దు అని ఎందుకు ఖర్చు లేని పనికి ఎందుకు నో చెబుతోంది. మన దగ్గర తయారు అయ్యే సింగరేణి ఉత్పత్తి విద్యుత్ వద్దు అని రాజస్తాన్ ప్రభుత్వంతో పీపీఏ కుదుర్చుకు న్నారు. రాజస్తాన్‌కు కరెంటు ఇవ్వాల్సిన అవసరం ఏముంది..? అని ప్రశ్నించారు.

దొమ్మర బాలయ్యకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వరాదు..

- మండల ఎమ్మార్పీఎస్ డిమాండ్



నవాబుపేట, సెప్టెంబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :

మండలం కొల్లూరు గ్రామానికి చెందిన దొమ్మర బాలయ్య దొంబర ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి కాదని, ఆయన బీసీ-ఏ కులానికి చెందిన 'దొమ్మర' కులస్తుడని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) మండల నాయకులు స్పష్టం చేశారు. కొల్లూరులో నిర్వహించిన కార్యక్రమంలో శంకర్ మాదిగ, పరశురాం మాదిగ, సుదర్శన్ మాదిగ, దామోదర్ మాదిగ తదితరులు మాట్లాడుతూ ఈ విషయాలు వెల్లడించారు.'దొమ్మర' కులం వేరు, 'దొంబర' కులం వేరు అని వారు పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో 'దొమ్మర' కులం లేదని, కేవలం 'దొంబర' కులం మాత్రమే ఉందని స్పష్టం చేశారు. కొంతమంది కుల సంఘాల నాయకులు దొమ్మర బాలయ్యకు మద్దతుగా నిలిచి, అధికారులను మరియు ప్రజలను తప్పుదోవ పట్టించి ఆయనకు ఎస్సీ సర్టిఫికెట్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా సాధించుకున్న ఏబీసీడీ వర్గీకరణలో అక్రమంగా చోరబడి రిజర్వేషన్లు కొల్లగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గతంలోనూ దొమ్మర బాలయ్య అధికారులను తప్పుదోవ పట్టించి దొంబర పేరుతో అక్రమంగా ఎస్సీ సర్టిఫికెట్ పొందారని, వెంటనే ఆ సర్టిఫికెట్ను రద్దు చేసి అతనిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో తీసుకున్న ఈ సర్టిఫికెట్ ద్వారా బీసీ-ఏ దొమ్మర కులానికి చెందిన మరికొందరు కూడా పైచదువులు చదువుతున్నారని, వారిపై కూడా విచారణ జరిపి సర్టిఫికెట్లు రద్దు చేయాలని కోరారు. అలాగే, బీసీ-ఏ కులానికి చెందిన దొమ్మర బాలయ్య, తమతో అన్నదమ్ముల వలె కలిసి ఉంటున్న బీసీ కులాల వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్రమ కేసులు పెట్టిస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా తప్పుడు కేసులు పెట్టడం వల్ల నిజమైన ఎస్సీ కులస్తులకు చెడ్డపేరు వస్తుందని అన్నారు. ?అందువల్ల జిల్లా మరియు మండల అధికారులు గ్రామంలో పూర్తిస్థాయి విచారణ జరపాలని వారు కోరారు. బీసీ-ఏ కులానికి చెందిన దొమ్మర బాలయ్యకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వకుండా, కేవలం బీసీ సర్టిఫికెట్ మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులేనైనా కుల సంఘాల నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి ఎస్సీ సర్టిఫికెట్ జారీ చేస్తే, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పరశురాం మాదిగ, శంకర్ మాదిగ, సుదర్శన్ మాదిగ, దామోదర్ మాదిగ, డప్పు హనుమయ్య మాదిగ, డప్పు వెంకటయ్య మాదిగ, డప్పు సత్తయ్య మాదిగ, జగన్మోహన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రూ. 1,05,000 లకు లడ్డును దక్కించుకున్న మామిడిపల్లి గోపాల్ రెడ్డి



పరిగి, సెప్టెంబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) : వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గణనాథుని లడ్డును మాజీ ఎంపీపీ కరణం అరవిందర్‌రావు చేతుల మీదుగా లక్షా ఐదు వేల రూపాయలకు మామిడిపల్లి గోపాల్ రెడ్డి కైవసం చేసుకోవడం జరిగింది.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన లడ్డు నిలకడైన భక్తికి, ఐక్యతకు ప్రతీక. ఈ లడ్డును దక్కించుకోవడం ద్వారా గ్రామ శ్రేయస్సు కోరుతూ భగవంతుని ఆశీస్సులు పొందడం చాలా సంతోషకరం. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో శాంతిభద్రతలను, ఐక్యతను పెంపొందిస్తాయని పరిగి మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మామిడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామివారి కృప వలనే తనకు ఈ లడ్డును దక్కించుకునే అదృష్టం లభించింది. ఈ లడ్డు వేలంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధికి, భక్తుల సంక్షేమానికి హనుమాన్ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను."

లక్ష పన్నెండు వేలకు లడ్డు దక్కించుకున్న రవి ముదిరాజ్



పరిగి, సెప్టెంబర్ 23(తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ జిల్లా, పరిగి మండలం చిట్యాల గ్రామం బీసీ కాలనీ ముదిరాజ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన వేడుకలు మంగళవారం అంబరమంటే ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన గణనాథుడి ప్రసాదమైన లడ్డు వేలం పాట గ్రామస్తులను, భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ?కమిటీ వారు తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తితో పూజలందుకున్న దివ్యమైన వినాయక లడ్డును దక్కించుకోవడం కోసం గ్రామస్తులు, భక్తులు ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు. తీవ్ర పోటీ మధ్య సాగిన ఈ వేలం పాటలో చిట్యాల గ్రామానికి చెందిన గూడ రవి ముదిరాజ్, లక్ష పన్నెండు వేల రూపాయల (రూ. 1,12,000) అత్యంత ధరను పాడి లడ్డును సొంతం చేసుకున్నారు. ?ఈ సందర్భంగా గూడా రవి ముదిరాజ్ మాట్లాడుతూ... విఘ్నేశుని దయ, గ్రామ ప్రజల ఆశీస్సులతోనే తనకు తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డును దక్కించుకునే అదృష్టం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. భగవంతుని కృపతోనే తమ కుటుంబానికి, గ్రామ ప్రజలందరికీ సుఖశాంతులు, అష్టఐశ్వర్యాలు చేకూరుతాయని ఆయన ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో ముదిరాజ్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. లడ్డు దక్కించుకున్న గూడా రవి ముదిరాజ్‌ను గ్రామస్తులు, మిత్రులు ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉత్సాహ కమిటీ సభ్యులు యువత పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారంపై కేసు

సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రచారం చేసిన వారిపై కేసులు: సీఐ ఓ.వెంకటేష్



ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా.సెప్టెంబర్ 22 : ఎల్లారెడ్డిపేటలో రెండు రోజుల క్రితం రాత్రి షట్టర్‌పై రాయి విసిరారంటూ,రాళ్ల కుప్పలు ఉన్నాయని పేర్కొంటూ తప్పుడు వార్తలు రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. వెంకటేష్ తెలిపారు.తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పాటు షేర్ చేసి వివిధ వర్గాల మధ్య అపోహలు,ఉద్రిక్తతలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఘటనపై పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించినట్లు తెలిపారు.ఏదైనా సంఘటనకు సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు అది నిజమా,కాదా అని నిర్ధారించుకోకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని మండల ప్రజలకు సూచించారు. అనుమానాస్పద ఘటనలు లేదా సమాచారం దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.సీసీ కెమెరాల నిర్వాహకులు ఫుటేజ్‌ను అనధికార వ్యక్తులకు ఇవ్వకూడదని,పోలీసులకు సమాచారం ఇవ్వకుండా సీసీ ఫుటేజ్‌ను సోషల్ మీడియాలో ప్రచురించరాదని సీఐ సూచించారు.ఎలాంటి ఉద్వేగాలకు లోనుకాకుండా సంయమనం పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని ఎల్లారెడ్డిపేట సీఐ ఓ. వెంకటేష్ కోరారు.

ఘనంగా 'పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు' కార్యక్రమం



వికారాబాద్, సెప్టెంబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీపుల్స్ వెల్ఫేర్ సొసైటీ (ప్రజా సంక్షేమ స్వచ్ఛంద సేవా సంస్థ) ఆధ్వర్యంలో 'పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్‌ను తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ ఆవిష్కరించారు. ?ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విపరీతమైన ఎండలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ల నుంచి గ్రామ కార్యదర్శుల వరకు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జాతీయ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జేబీ రాజు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, దీనిని విజయవంతం చేసేందుకు రాజకీయ నాయకులు, అంబేద్కర్ సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు ముందుకు రావాలని కోరారు.విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షులు మాస్టర్ జి మాట్లాడుతూ, రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల న్నారు. విశ్వజన కళామండలి ఆధ్వర్యంలో జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా కళా ప్రదర్శనలు అవగాహన సదస్సులు నిర్వహించి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.పీపుల్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పులగాల జంగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులు, ఆర్టీసీ సిబ్బంది, బ్యాంకింగ్ రంగం వారు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, యువజన-మహిళా సంఘాలు అందరూ దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా నేనే కొనసాగుతున్నా..

జాఫర్ పల్లి సర్పంచ్ మహేష్ కుమార్



పరిగి, సెప్టెంబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు, జరుగుతున్న ప్రచారాలపై రావులపల్లి సర్పంచ్ మంజుల మరియు జాఫర్ పల్లి సర్పంచ్, పరిగి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మహేష్ కుమార్ స్పష్టతనిచ్చారు. తమపై వస్తున్న తప్పుడు ప్రచారాలను, వదంతులను తీవ్రంగా ఖండించారు. ?ఈ సందర్భంగా రావులపల్లి సర్పంచ్ మంజుల మీడియాతో మాట్లాడుతూ.. తాను ఏ రాజకీయ వర్గానికి గానీ, ఏ వ్యక్తికి గానీ మద్దతు తెలపలేదని స్పష్టం చేశారు. కొంతమంది కావాలనే రాజకీయ లబ్ధి కోసం, తమపై తప్పుడు ప్రచారాలు సృష్టిస్తున్నారని తెలిపారు. తాము ఎల్లప్పుడూ గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం గురించే ఆలోచిస్తామని, ఇలాంటి నిరాధారమైన వార్తలను గ్రామ ప్రజలు, నాయకులు నమ్మవద్దని కోరారు. తమ గ్రామ అభివృద్ధికి తోడ్పడేవారందరినీ సమానంగా గౌరవిస్తామని, ఏ ఒక్కరి వైపు మొగ్గు చూపలేదని తేల్చిచెప్పారు. - మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా నేనే - జాఫర్ పల్లి సర్పంచ్ మహేష్‌ఇదే విషయమై జాఫర్ పల్లి సర్పంచ్, పరిగి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మహేష్ కుమార్ మాట్లాడుతూ.. పరిగి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా తానే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. సర్పంచ్‌ల మధ్య ఎలాంటి విభేదాలు లేవని, అందరం ఐక్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘం ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో, ఇతర మాధ్యమాలలో వస్తున్న పుకార్లను సర్పంచ్‌లందరూ తిప్పికొట్టాలని పిలుపుని చ్చారు. గ్రామాల అభివృద్ధిని అడ్డుకోవడానికి, అనవసరమైన రాజకీయ లబ్ధి పొందడానికి కొందరు చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు గమనించాలని ఇరువురు సర్పంచ్‌లు విజ్ఞప్తి చేశారు.

మహాగణపతికి 108 ప్రసాదాలతో మహాభోగం



బోడుప్పల్, సెప్టెంబర్, 22,

ఎస్ బి ఆర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సత్యేందర్ ఆధ్వర్యంలో కాలనీ అసోసియేషన్ మహిళా నాయకురాలు సరిత సహకారంతో మహాగణపతికి 108 ప్రసాదాలతో మహాభోగం సమర్పించి, గణనాథుని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరైన కాలనీ మహిళలు:

లావణ్య, శశి, జ్యోతి, జయ, చంద్రకళ, మానస, విద్య, సుజాత, లక్ష్మిభాయి, పోలీస్ పద్మ, లక్ష్మి, రమ, కవిత,శ్రీవాణి,సంధ్య, వసంత,పుష్పలత, ముకుంద, మమత, మౌనిక, జానమ్మ, లావణ్య, విద్య, ధనలక్ష్మి, లావణ్య, రమ్య, మౌనిక, జయశ్రీ, దామిని, సిరి, జ్యోతి, సుమ, విజయలక్ష్మి, పద్మ, ప్రశాంతి, తిలోత్తమ,సాహితి, బల, సుమతి, జయ, సవిత, అశ్విని, స్వరూప, రాధిక, సునీత, పద్మ, శోభ చంద్రకళ, కవిత, తిరుమల, వందన, విజిత, మంజుల, జ్యోతి, శ్రావణి, నవ్య, ప్రశాంతి, పుష్ప, కవిత, ఉమ, మాన్వి, కల్పన, పార్వతి, మౌనిక, శ్రీదేవి వీరందరి సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా విజయవంతంగా ముగిసింది. కాలనీ వాసులు వీరిపట్ల హర్షం వ్యక్తం చేశారు.

హలో విద్యార్థి.. చలో హన్మకొండ

ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలను జయప్రదం చేయాలి

ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. పవన్ చౌహాన్ పిలుపు



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సెప్టెంబర్ 22

ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని విశ్వభారతి జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ షాద్‌నగర్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఏఐఎస్ఎఫ్ గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పవన్ చౌహాన్ మాట్లాడుతూ.. ఈ నెల 28, 29, 30 తేదీల్లో హనుమకొండ జిల్లా కేంద్రంగా మూడు రోజుల పాటు ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.హలో విద్యార్థి.. చలో హన్మకొండ నినాదంతో విద్యార్థులను సమీకరించి వార్షికోత్సవ వేడుకలకు తరలించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్‌నగర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. సాయి, పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట నారసింహుని హుండీ ఆదాయం రూ.2.59 కోట్లు.





యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీలను మంగళవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. ఎస్పీఎఫ్ హోంగార్డుల భద్రత నడుమ స్వామి వారి హుండీలను కొండకింద సత్యనారాయణ స్వామి మండపంలోకి తరలించి ఈవో భవాని శంకర్ ఆలయ చైర్మన్ నరసింహమూర్తి పర్యవేక్షణలో కౌంటింగ్ చేపట్టారు. భక్తుల చేత హుండీ ఆదాయం రూ.2,59,03,628 రూపాయలు వచ్చాయి. స్వామివారికి మిశ్రమ బంగారం 32 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 950, విదేశీ కరెన్సీ అమెరికా867 డాలర్లు, ఆస్ట్రేలియా 55 డాలర్లు, ఇంగ్లాండ్ 15 పౌండ్స్,నేపాల్ 305 రుపీస్, సౌదీ అరేబియన్ 11 రియల్, కెనడా 20డాలర్స్,మలేషియా 4 సింగపూర్ 12 కెన్యా 105, జపాన్ 1000 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

భక్తుల సౌకర్యానికి రూ.12.41 లక్షల అభివృద్ధి పనులు.

- ముగ్గురు సోదరుల దాతృత్వ సంకల్పం.



యాదగిరిగుట్ట, : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనులకు దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఇందులో భాగంగా బదంగ్‌పేట్‌కు చెందిన ఆశయం నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి ముగ్గురు సోదరులు రూ.12.41 లక్షల విలువైన అభివృద్ధి పనులను స్వచ్ఛంద విరాళంతో చేపట్టేందుకు ముందుకు వచ్చారు.కొండకింద దేవస్థానానికి సమీపంలో భక్తుల సౌకర్యార్థం రూ.9 లక్షల వ్యయంతో రెండో కళ్యాణకట్ట ఏర్పాటు చేయనున్నారు. అలాగే విష్ణు పుష్కరిణి వద్ద కోతుల బెడదను నివారించేందుకు రూ.3.41 లక్షల వ్యయంతో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నారు. భక్తుల సౌకర్యాలు, దేవస్థాన అభివృద్ధి, ఆధ్యాత్మిక వాతావరణ పరిరక్షణకు సహకరిస్తున్న ముగ్గురు సోదరులను ఆలయ ఈవో జె. భవాని శంకర్ అభినందించారు. దాతృత్వ సంకల్పంతో ముందుకు వచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాల్లో భక్తులు, దాతలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దొమ్మాట సురేందర్ రెడ్డి సివిల్ ఈ ఈ మహిపాల్ రెడ్డి సూపరిండెంట్ రాజన్ బాబు సిబ్బంది తదితరులు ఉన్నారు.

వికారాబాద్ జిల్లాలో మానవత్వం సిగ్గుపడే దారుణం..

- **బ్లాక్ మెయిల్ చేస్తూ మైనర్ బాలికలపై అఘాయిత్యం**
- **కేసును పక్కదారి పట్టించేందుకు రాజకీయ నాయకులు, ఖాకీల కుట్ర**
- **ఉన్నతాధికారుల సీరియస్ ఎంట్రీతో పోక్సో నమోదు**



?దోమ, సెప్టెంబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :

బాధ్యతయుతంగా విధులు నిర్వహించవలసిన ఓ ఎస్ఐ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించి, తీవ్రమైన నేరాన్ని రాజీ పేరుతో నీరుగార్చాలని చూసిన ఎస్సై వసంత్ జాదవ్‌పై తక్షణమే కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో మానవత్వాన్ని మంటగలిపే అత్యంత హేయమైన, దిగ్భ్రాంతికరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పసిప్రాయం దాటని ఓ మైనర్ బాలికను కొందరు కామాంధులు టార్గెట్ చేసి, ఆమె జీవితంతో ఆటలాడుకున్నారు. నీచమైన పద్ధతిలో అసభ్య వీడియోలు తీసి, వాటిని అడ్డం పెట్టుకుని తీవ్రస్థాయిలో బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డారు. ఈ అమానుషానికి నలుగురు దుండగులు తెగబడినట్లు స్పష్టమైంది. ఆ వీడియోలను చూపించి భయభ్రాంతులకు గురిచేస్తూ, నిందితులు బాలికను మానసికంగా, శారీరకంగా దారుణంగా వేధించారు. దీంతో ఆ చిన్నారి పడ్డ నరకం వర్ణనాతీతం. ?ఈ నెల 15వ తేదీనే ఈ ఘటన జరిగిందని ప్రాథమికంగా సమాచారం ఉన్నప్పటికీ, ఇప్పుడే తమకు కొత్తగా ఫిర్యాదు అందిందంటూ ఎస్సై వసంత్ జాదవ్ పొంతనలేని సమాధానాలతో కాలయాపన చేసే ప్రయత్నం చేయడం గమనార్హం. ఈ సున్నితమైన కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడించేందుకు మాత్రం స్థానిక పోలీసులు ఇప్పటికీ తీవ్ర విముఖత వ్యక్తు చేస్తుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి నేరాన్ని కప్పిపుచ్చేందుకు యత్నించిన ఎస్సై వైఖరిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

– స్థానిక నేతల తెరవెనుక డ్రామాలు.. కేసును నీరుగార్చే కుట్ర..

ఈ దారుణం స్థానికంగా ప్రకంపనలు సృష్టిస్తున్న తరుణంలో, కొందరు స్థానిక రాజకీయ నాయకులు రంగప్రవేశం చేశారు. బాధితురాలికి న్యాయం చేయాల్సింది పోయి, నేరస్థులను కాపాడేందుకు బరితెగించారు. నిందితులకు కొమ్ముకాస్తూ, బాధితురాలి ఫోన్ నిందితుల వద్ద ఉన్న ఆ అసభ్య వీడియోలను డిలీట్ చేయించారు. ఈ వ్యవహారం బయట ప్రపంచానికి పొక్కకుండా, నిందితులపై ఎలాంటి కేసులు నమోదు కాకుండా ఉండేందుకు స్థానిక ఖాకీలతో చేతులు కలిపారు. బాధితురాలి కన్నీళ్లను పట్టించుకోకుండా, కేసును పూర్తిగా తొక్కిపెట్టేందుకు పోలీసులే స్వయంగా నేతలతో కలిసి ఆడిన ఈ నీచమైన నాటకం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

– పోలీసుల దిగజారిన తీరుపై తీవ్ర విమర్శలు..

ఈ అక్రమ రాజీలు, పోలీసుల పక్షపాత వైఖరిపై సర్వత్రా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. నేరస్థులకు రక్షకులుగా ఉండాల్సిన పోలీసులే, బాధితురాలిని మోసం చేస్తూ రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మలుగా మారడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రక్షించాల్సిన ఖాకీలే భక్షకులుగా మారి, అన్యాయాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నించడం వ్యవస్థకే సిగ్గుచేటు" అంటూ స్థానికులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పోలీసుల ఈ దిగజారిన తీరుపై సోషల్ మీడియాలోనూ, ప్రజా సంఘాల నుంచి విమర్శల వర్షం కురిసింది.

– ఉన్నతాధికారుల ఎంట్రీతో సీన్ రివర్స్..

స్థానిక పోలీసుల అవినీతి, ఈ దుర్మార్గపు రాజకీయం తాలూకు సమాచారం నేరుగా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. ఘటన తీవ్రతను సీరియస్‌గా పరిగణించిన జిల్లా అధికారులు, స్థానిక పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమాత్రం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, వెంటనే నిందితులపై కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ?ఎట్టకేలకు దిగొచ్చిన దోమ పోలీసులు.. పోక్సో కేసు నమోదు! ?జిల్లా ఉన్నతాధికారుల నుంచి గట్టి హెచ్చరికలు రావడంతో దోమ పోలీసులు ఎట్టకేలకు దిగొచ్చారు. తమ పాత డ్రామాలకు తెరదించి, నలుగురు దుండగులపై దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితులపై నిర్భయంగా పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు అధికారికంగా తెలిపారు.అయితే, ఒక మైనర్ బాలికకు జరిగిన ఘోరమైన అన్యాయాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం, స్వార్థం కోసం వక్రీకరించాలని చూసిన నాయకుల తీరుపై, వారికి వంత పాడిన పోలీసుల వ్యవహారశైలిపై ప్రజలు తీవ్ర నిప్పులు చెరుగుతున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అందరికీ కఠినమైన శిక్ష పడేవరకు పోరాటం ఆగదని హెచ్చరిస్తున్నారు.

జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.జానకి

- పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశం



జడ్చర్ల, సెప్టెంబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ చర్యలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఆమె సమీక్షించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, గతంలో సిబ్బందికి జారీ చేసిన ఆదేశాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ?స్టేషన్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. సాక్ష్యాధారాల సేకరణ, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేయడం, నిందితులను సత్వరమే గుర్తించడం వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయానికి చార్జ్‌షీట్లు దాఖలు చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, సాధారణ పిటిషన్లపై కూడా వెంటనే విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని స్పష్టం చేశారు.

– గణేష్ నిమజ్జనోత్సవానికి పటిష్ట బందోబస్తు


వినాయక నిమజ్జన మహోత్సవం సందర్భంగా జడ్చర్ల పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎస్పీ ఆదేశించారు. నిమజ్జన శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాలను ముందుగానే క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కీలక కూడళ్లలో పోలీసు సిబ్బందిని భారీగా మోహరించాలని, శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పకడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. గణేష్ మండపాల నిర్వాహకులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ శోభాయాత్రలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో తగినన్ని లైటింగ్ ఏర్పాట్లు, బారికేడింగ్ మరియు క్రేన్ల ఏర్పాటును ముందే తనిఖీ చేయాలని ఆదేశించారు. అనుమతి లేని డీజే సౌండ్ సిస్టమ్స్, అధిక శబ్దం, ప్రమాదకర మైన విద్యుత్ వైరింగ్ మరియు నిబంధనలకు విరుద్ధంగా జరిగే చర్యలపై ఉక్కుపాదం మోపాలని హెచ్చరించారు.


– నేర నియంత్రణ – రాత్రి గస్తీ ముమ్మరం

పట్టణ పరిధిలో నేరాలు జరిగే అవకాశం ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి బీట్ పెట్రోలింగ్, రాత్రి గస్తీని మరింత విస్తృతం చేయాలని ఎస్పీ ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, పాత నేరస్తులు మరియు రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చోట ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. మహిళలు, బాలికలు మరియు వృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులపై అత్యంత బాధ్యతాయుతంగా స్పందించాలని, స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సిబ్బందికి హితవు పలికారు. పట్టణంలో సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ 1930 హెల్ప్‌లైన్ నంబర్‌పై ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడం, నేరాలను నియంత్రించడం మరియు బాధితులకు తక్షణ న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని ఎస్పీ ఉద్ఘాటించారు. ప్రజల్లో పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకం కలిగేలా ప్రతి అధికారి, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

మాకు రెడ్డిల ఓట్లు వద్దు.. బీసీల రాజ్యాధికారమే లక్ష్యం..

- రాష్ట్రానికి రేవంత్ రెడ్డే ఆఖరి రెడ్డి సీఎం..
రాబోయేది బీసీల రాజ్యమే..
- పరిగిలో తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు





పరిగి, సెప్టెంబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :
తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాదయాత్ర మంగళవారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా పరిగి బస్టాండ్ ఎదుట ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై రాష్ట్రంలోని అగ్రవర్ణాల ఆధిపత్యంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ?ఈ పాదయాత్ర కేవలం ఒక యాత్ర కాదని, అది బహుజనుల ఆత్మగౌరవ పోరాటమని, రాష్ట్రంలో సమూల మార్పు వచ్చే వరకు ఈ ప్రస్థానం ఆగదని తీన్మార్ మల్లన్న పునరుద్ఘాటించా రు. సభను ఉద్దేశించి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. బహుజనులను ఏకం చేసేందుకు, బీసీలను చైతన్యపరి చేందుకు, బీసీల రాజ్యాధికారం కోసమే తాను ఈ పాదయాత్రను చేపట్టినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కొనసాగిన పాలన ఇకపై సాగదని, రాబోయేది పూర్తిగా బీసీల రాజ్యమేనని, అది కారంలోకి వచ్చేది తెలంగాణ రాజ్యాధికార పార్టీయేనని తేల్చి చెప్పారు. తెలంగాణ చరిత్రలో ఇకపై రెడ్డి సీఎంలు ఉండబోరని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే రాష్ట్రానికి ఆఖరి రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

– కాంగ్రెస్ ప్రభుత్వంపై, రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన మల్లన్న..
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన 'ఆరు గ్యారంటీల' పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను నిస్సిగ్గుగా మోసం చేసిందని మల్లన్న మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, కేవలం భూములు దోచుకోవడమే పనిగా పెట్టుకుందని తీవ్రంగా విమర్శించారు. ఆ సర్వేలు, ఈ సర్వేలు అంటూ పేద ప్రజల భూములను బలవంతంగా లాక్కునే కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

– రెడ్డి, వెలమ అగ్రవర్ణాల ఆధిపత్యంపై తీవ్ర విమర్శలు:
తన ప్రసంగం అంతటా రెడ్డి, వెలమల పాలనా విధానాన్ని, వారి ఆధిపత్య ధోరణిని మల్లన్న తీవ్రంగా టార్గెట్ చేశారు. రాష్ట్ర జనాభాలో కేవలం 10 శాతం మంది మాత్రమే ఉన్న రెడ్డి, వెలమ అగ్రవర్ణాలు.. మిగతా 60 శాతానికి పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, బ్రాహ్మణ తదితర బహుజన కులాలను అణిచివేస్తూ బానిసలుగాపనిచేయించుకుంటున్నాయని ధ్వజమెత్తారు. ఇంకా ఎన్ని రోజులు ఈ అగ్రవర్ణాలకు బానిసలుగా బతుకుతామని, వారి చేతి కిందనే మనం పనిచేయాలా అని ప్రజలను ప్రశ్నిం చారు. "మాకు రెడ్డిల ఓట్లు వద్దు, వెలమల ఓట్లు వద్దు.. మాకు బీసీల ఓట్లే ముఖ్యం" అని ఆయన స్పష్టం చేశారు. అగ్రవర్ణాల కబంధ హస్తాల నుండి బహుజనులకు విముక్తి కలిగించేందుకే తాము రాజ్యాధికార పోరాటం చేస్తున్నట్లు వెల్లడించారు.

– పరిగి ఎమ్మెల్యేపై నిప్పులు
ఇక్కడ ఉన్న పరిగి ఎమ్మెల్యే నిండు అసెంబ్లీలో ఒక మాట చెబుతూ.. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇండస్ట్రియల్ పార్కుల కోసం భూములు ఇచ్చినట్లు చెబుతున్నారని మల్లన్న ఎద్దేవా చేశారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉందని, రైతులు తనను నేరుగా కలిసి బోరున విలపిస్తూ తమ గోడును వెళ్లగక్కారని తెలిపారు. "మాకు ఉన్న కాస్త అరెకరం పట్ట భూములను కూడా లాక్కుంటే మేము బతికేది ఎట్లా?" అని రైతులు కన్నీరుమున్నీరయ్యారని మల్లన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఇదే విధంగా రైతుల భూముల జోలికి వెళితే, రాజ్యాధికార పార్టీ తరపున రైతులందరినీ వెంటేసుకుని ఉవ్వెత్తున పోరాటం చేస్తామని, భూములు లాక్కునే ప్రయత్నాలను అడ్డుకుని తీరుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

– వచ్చే ఎన్నికల్లో పరిగిలో ఎగిరేది టి.ఆర్.పి పార్టీ జెండానే..– గౌస్ పాషా,
తెలంగాణ రాజ్యాధికార పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్ పాషా పరిగి సభలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న స్పందన లభిస్తుందన్నారు. ?పేద ప్రజలను, రైతులను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను జిల్లా అధ్యక్షుడిగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ?ఇండస్ట్రియల్ పార్కుల పేరుతో పరిగి ప్రాంతంలో రైతుల పట్టా భూములు బలవంతంగా లాక్కుంటే పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దశాబ్దాలుగా వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధిని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ?రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమై, కేవలం సర్వేల పేరుతో పేదల భూములు గుంజుకోవడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. ?రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ రైతుల వెంటే ఉంటుందని, వారి భూములకు ఏకైక అండగా పోరాటాలు నిర్వహిస్తామని భరోసా కల్పించారు. రాష్ట్రంలో సమూల మార్పు రావడానికి, బహుజనులంతా కుల, మతాలకు అతీతంగా ఏకమై తీన్మార్ మల్లన్న వెన్నంటి నిలవాలని గౌస్ బాషా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమనీయం.. చిన్నారి అక్షయ కూచిపూడి నృత్యం

సినీ నటుడు సుమన్ అభినందనలు

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సెప్టెంబర్ 22
: సాంప్రదాయ అలంకరణలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు కన్నుల పండువగా నిలిచాయని సినీ నటుడు సుమన్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో అభినందన సంస్కృత సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి ఉత్సవాల్లో భాగంగా అభినందన అక్కినేని పురస్కార' కార్యక్రమం నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి సుమన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలను తిలకించిన సుమన్ వారిని అభినందించారు. ఆధునిక సమాజంలోనూ మన సాంప్రదాయ కళలపై మక్కువ పెంచుకుంటూ చిన్నారులు కూచిపూడి నృత్యాన్ని అభ్యసించడం అభినందనీయ మన్నారు. చిన్న వయసులోనే కళలను నేర్చుకోవడం ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు మరింత బలంగా చేరుతాయని పేర్కొన్నారు.షాద్‌నగర్ పట్టణానికి చెందిన నాట్య నివేదాలయం కూచిపూడి గురువు భార్గవి శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ముఖ్యంగా చిన్నారి అక్షయ నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమంలో విద్యార్థులు తేజశ్రీ, నందిత, శ్రీయుక్త, ప్రణవి, ఆద్యశ్రీ, కాత్యాయిని, ఆరాధ్యతో పాటు వారి తల్లిదండ్రులు,కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ వజీర్ అండ

- **ముష్టికుంట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50 స్టీల్ గ్లాసులు పంపిణీ**
- **వజీర్ సేవాభావం అభినందనీయం**
- **గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు**

బోనకల్ సెప్టెంబర్ 22 పోలీస్ నిఘా
పదవిలో ఉన్నా.. లేకున్నా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రావినూతల మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం విద్యార్థుల కోసం 50 స్టీల్ గ్లాసులను ఆయన అందజేశారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలో రాగిజావ, పాలు తదితరాలను సద్వినియోగం చేసుకునేందుకు ఈ గ్లాసులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అవసరాలను గుర్తించి దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. వజీర్ వంటి దాతలు విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న సహకారం పాఠశాలలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థుల అవసరాలను గుర్తించి 50 స్టీల్ గ్లాసులను అందించిన వజీర్‌కు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్

సర్పంచుల సంఘం నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా :చింతలపూడి భాస్కర్ రెడ్డి

దేవరకొండ 22సెప్టెంబర్ :
తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరిగిన నల్గొండ జిల్లా సర్పంచుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండ్లపల్లి మండలం శాంతిగూడెం గ్రామ పంచాయతీ కి చెందిన సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి గారిని ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికకు సంబందించిన నియామక పత్రాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు గౌరవ చింపుల సత్యనారాయణ రెడ్డి గారి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా చింపులపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... నాకు అప్పజెప్పిన భాద్యతలను,సర్పంచుల హక్కుల సాధన ,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అవకాశం ఇచ్చిన పంచాయతీ రాజ్ ఛాంబర్ వారికి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి,జిల్లా సర్పంచులకు మరీ ముఖ్యంగా నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు



టి.ఆర్.పి పార్టీలో చేరిన బిజెపి నాయకులు..

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తీన్మార్ మల్లన్న..



చౌదరి గూడా, సెప్టెంబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :
తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీగా చేరికలు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన తీన్మార్ మల్లన్న
?రంగారెడ్డి జిల్లా, చౌదరి గూడా మండలం, తుమ్మలపల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు బంగారు సురేష్, మండల అధ్యక్షులు రాములు ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ప్రముఖ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న సమక్షంలో అధికారికంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సురేష్ కి తీన్మార్ మల్లన్న పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీలో ప్రజల సమస్యల కంటే కార్పొరేట్ శక్తులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో విసుగు చెంది నేను ఆ పార్టీకి రాజీనామా చేశాను. బహుజనులకు, పేదలకు నిజమైన రాజ్యాధికారం దక్కాలన్న ఏకైక లక్ష్యంతో ముందుకు వెళ్తున్న తీన్మార్ మల్లన్న సిద్ధాంతాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇకపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ విజయమే లక్ష్యంగా, మా గ్రామంతో పాటు చౌదరి గూడ మండలంలో పార్టీ బలోపేతానికి నా వంతు పూర్తి కృషి చేస్తానని సురేష్ తెలిపారు.

– దోపిడీ రాజకీయాలకు చరమగీతం పలకాలి..

ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..? రాష్ట్రంలో దోపిడీ రాజకీయాలకు చరమగీతం పలికి, బహుజన రాజ్యాన్ని స్థాపించడమే మన పార్టీ ప్రధాన ధ్యేయం. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసాలను గమనించిన యువత, నాయకులు పెద్ద ఎత్తున మన పార్టీ వైపు వస్తున్నారు. అందులో భాగంగానే తుమ్మలపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు బంగారు సురేష్ మన పార్టీలో చేరడం సంతోషకరం. సురేష్ లాంటి యువకులు పార్టీలోకి రావడంతో చౌదరి గూడ మండలంలో పార్టీ మరింత బలపడుతుంది. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు.

– పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను – మండల అధ్యక్షులు రాములు
చౌదరి గూడా మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రోజురోజుకూ తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని చౌదర్ గూడా మండల పార్టీ అధ్యక్షులు రాములు తెలిపారు. మాజీ బీజేపీ నేత బంగారు సురేష్ లాంటి యువ నాయకులు పార్టీలో చేరడం మండలంలో పార్టీకి మరింత బలాన్ని చేకూ రుస్తుంది. రానున్న రోజుల్లో గ్రామగ్రామాన పార్టీ జెండాను ఎగరవే సేందుకు కార్యకర్తలందరం ఐక్యంగా పనిచేస్తాం. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మన నాయకుడు తీన్మార్ మల్లన్న అడుగుజాడల్లో నడుస్తాం. పార్టీలో చేరిన సురేష్ కు ఇతర కార్యకర్తలకు మండల కమిటీ తరఫున హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నమన్నారు. ?ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతు ఐడీ పొందండి..

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ సెప్టెంబర్ 22
రైతులు తప్పనిసరిగా రైతు నమోదు చేసుకొని, రైతు ఐడీ ని పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే రైతు నమోదు చేసుకున్న రైతులు కింది లింక్‌ను https://tlfr.agristack.gov.in/farmer-registry-tl/#/checkEnrolmentStatus ఓపెన్ చేసి, తమ ఆధార్ నంబర్ నమోదు చేయాలని తెలిపారు. ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చిన వన్ టైం పాస్ వర్డ్ నమోదు చేసిన అనంతరం తమ రైతు ఐడి నంబర్‌ను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.సెప్టెంబర్ 30 నాటికి 100% ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి కావాలన్నారు.రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



మాజీ ఎమ్మెల్యే పై దాడి ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనం..

- బాధితులను పరామర్శిస్తే దాడులు చేస్తారా.
- రేవంత్ రెడ్డి పాలనలో ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్న పోలీసులు
- ఎగిరెగిరి పడుతున్న పోలీసులకు మూల్యం చెల్లించక తప్పదు..
- ప్రభుత్వం, పోలీసుల తీరుపై మండిపడ్డ కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి, సెప్టెంబర్ 23 (తెలంగాణ డైలీ న్యూస్) :

కాంగ్రెస్ ప్రభుత్వంపై పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం ?బాధితులను పరామర్శించడానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాప్రతినిధులపై పోలీసుల దౌర్జన్యం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ఆందోళనకరమని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ..?వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పైకప్పు పెచ్చులు ఊడి గాయపడిన బాధితులను పరామర్శించేందుకు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు వెళ్లిన వినయ్ భాస్కర్‌ను అడ్డుకోవడమే కాకుండా ఆయనపై భౌతికంగా దాడి చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన నాయకుడిపై పోలీసులే దాడికి పాల్పడటం ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను ప్రభుత్వం వెంటనే ప్రజల ముందుంచాలని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి డిమాండ్ చేశారు.ఒకవైపు ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రతా ప్రమాణాలు లోపించి ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతుంటే, మరోవైపు బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన ప్రజాప్రతినిధితో పోలీసులు వివాదాస్పదంగా ప్రవర్తించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం ఎలాంటి కాలయాపన చేయకుండా నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఇందులో పోలీసుల పాత్రపై పూర్తిస్థాయి లో విచారణ జరిపి, తప్పు చేసినట్లు తేలితే బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు ప్రజల తరపున ప్రశ్నిస్తుంటే అధికార యంత్రాంగం కక్షసాధింపు ధోరణిని వీడి సంయమనం తో వ్యవహరించాలని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి హితవు పలికారు. ఇదే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో నెలకొన్న పాలకుల నిర్లక్ష్యంపై మహేష్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించా రు. ప్రభుత్వ వైద్య విధానం గాడి తప్పడం వల్ల, అధికారుల బాధ్యతారాహిత్యం కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, పాత భవనాల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కొప్పుల మహేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యుత్ డిమాండ్ బాగా పెరిగింది.. అంతరాయాలు లేకుండా చేస్తున్నాం: గొట్టిపాటి రవికుమార్



అమరావతి, సెప్టెంబర్ 22:

ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం) మీడి యాతో మాట్లాడుతూ.. గతేడాది ఇదే రోజు ల్లో కేవలం 240 మిలియన్ యూనిట్లుగా ఉందని.. ఇప్పుడు రోజువారి వినియోగం 290 మిలియన్ యూనిట్లకు చేరిందని వెల్లడించారు. అధిక ఎండల వలన ఈ ఏడాది దాదాపు 20 శాతంపైగా విద్యుత్ వినియోగం పెరిగిందని వివరించారు. జెన్కో సంస్థ రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నా పెరిగిన వినియోగంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా బయట నుంచి కొనుగోళ్లు చేసి విద్యుత్ అంతరాయాలు లేకుండా చూస్తున్నామని చెప్పారు.గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో పవర్ కట్స్ లేకుండా చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు ప్రతి వారం విద్యుత్ శాఖపై సమీక్ష చేసి దిశానిర్దేశం చేస్తున్నారని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమయ్యా యన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పాటు పలు రాష్ట్రాల్లో విద్యుత్ స్కేర్ సిటీ ఉందని వెల్లడించారు. అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తున్నా...పెద్దగా ప్రయోజనం ఉండటం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడటానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

ఏడాది తర్వాత డీఎస్సీలో అక్రమాలంటూ మాట్లాడుతారా.. వైసీపీపై అనిత ఫైర్



ప్రకాశం, : డీఎస్సీపై వైసీపీ చేస్తోన్న రాద్ధాంతంపై హోం మంత్రి వంగల పూడి అనిత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. (గురువారం) మీడియాతో మాట్లాడు తూ. డీఎస్సీ జరిగి ఏడాది అవుతోందని.. ఇప్పు డు బయటకు వచ్చి డీఎస్సీలో అక్రమాలు జరి గాయని వైసీపీ నాయకులు మాట్లాడటం సరి కాదని మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెలకోసారి ప్రెస్‌మీట్ పెట్టి ఏది పడితే అది మాట్లాడి వెళ్లడం అలవాటైందని విమర్శించారు. అసలు వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారికి కూడా పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. కూటమి ప్రభుత్వ పని తీరును గమనించి రాబోయే స్థానిక ఎన్నికల్లో ఓటు రూపంలో ప్రజలే తీర్పు ఇస్తారని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.
ఏపీపీఎస్సీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని దారి మళ్లించడానికే డీఎస్సీపై నిందలు వేస్తున్నారంటూ వైసీపీపై టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేశ్ మండిపడ్డారు. ఏపీపీఎస్సీపై జగన్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. డీఎస్సీపై మంత్రి నారా లోకేశ్ సవాల్‌కు గొడ్డలి పార్టీ ఎందుకు స్పందించలేదని అడిగారు. డీఎస్సీపై.. చెప్పిన అబద్ధాన్నే 100 సార్లు చెప్పడం జగన్ నైజమని వ్యాఖ్యానించారు. డీఎస్సీపై జగన్ రోజుకో అబద్ధం చెబుతున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేని అసమర్థ సీఎం జగన్ అంటూ విరుచుకుపడ్డారు. డీఎసీ ్సపై వైసీపీ నాయకులు వేసిన 320 కేసులను కోర్టు కొట్టివేసిందని తెలిపారు. ఏపీపీఎస్సీని జగన్ అవహేళన చేశారని విమర్శించారు.

గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసు.. సిట్ ఎదుట ఏ4 సురేశ్ లొంగుబాటు



విజయవాడ,

గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ4గా ఉన్న సురేశ్.. సిట్ కార్యాలయంలో లొంగిపోయాడు. సాయికృష్ణ మృతి అనంతరం చోటుచేసుకున్న పరిణామాల్లో సురేశ్ పాత్రపై ఇప్పటికే పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాయికృష్ణ మృతదేహం మాయంచేసిన వ్యవహారంలో అతడు కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు రావడంతో.. ఆ దిశగా సిట్ అధికారులు విచారణ చేపట్టారు.మరోవైపు.. సీఐ నాగరాజుకు సురేశ్ సన్నిహితుడిగానూ ఉన్నట్లు సమాచారం. సాయికృష్ణ కుటుంబ సభ్యులతో సెటిల్‌మెంట్ చేసేందుకూ సురేశ్ యత్నించినట్లు ఆరోపణలున్న నేపథ్యంలో.. ఆ వ్యవహారంపైనా దర్యాప్తు అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. కస్టోడియల్ డెత్‌కు దారితీసిన పరిస్థితులు, అనంతరం మృతదేహం మాయం కావడానికి కారణాలు, ఈ పరిణామాల్లో సురేశ్ పాత్ర ఎంతమేరకు ఉందనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించారు. విచారణ అనంతర మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

వైఎస్సార్సీపీ అరాచకంపై ఆగ్రహజ్వాలలు గురువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని తీవ్ర విమర్శలు

అమరావతి, సెప్టెంబర్ 22:

శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై వైఎస్సార్సీపీ గూం డాలు తెగబడటంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తు న్నాయి. గురువులపై జగన్, వైఎస్సార్సీపీ నేతలు విషం కక్కుతు న్నారని మంత్రులు మండిపడ్డారు. గ్రూప్ – 1లో అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకే డీఎస్సీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురువులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి.అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే విమర్శలు : శాప్ కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ నాయకుల అరాచకంపై మంత్రులు మండిపడ్డారు. గురువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వైఎస్సార్సీపీ నాయకులు వ్యవహరించారని అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు తెగబడిన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. ఉపాధ్యాయులపై దాడి వైఎస్సార్సీపీ నీచ రాజకీయాలకు నిదర్శనమని మంత్రులు పార్థసారథి, సవిత, డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. గ్రూప్ -1 అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే వైఎస్సార్సీపీ నేతలు రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు.ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ఇవ్వని జగన్ క్రీడాకారులు, ఉపాధ్యాయులపై దాడులు



చేయించడం దారుణమని రాజ్యసభ ఎంపీ చింతకాయల విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ రాజకీయ పార్టీనా, రౌడీ పార్టీనా అని ఎమ్మెల్సీ వర్ల రామయ్య ప్రశ్నించారు. హింసను ఆశ్రయించే వారికి ప్రజలే సరైన బుద్ధి చెబుతారని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు చెప్పారు. వైఎస్సార్సీపీ జారీ చేసిన సర్టిఫికెట్లను ఇప్పుడు ఆ పార్టీ నేతలే ఫేక్ అంటూ ప్రచారం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు.
చేశారు. ఇది పౌర సమాజం ఖండించాల్సిన అమానుషమైన చర్య. ఉపాధ్యాయులపై దాడిలో పాల్గొన్న వారందరికీ కఠిన శిక్ష విధించాలి. క్రీడాకారులు, ఉపాధ్యాయులను అవమానించడం వైఎస్సార్సీపీ దుర్మార్గపు మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. 'గొడ్డలి పార్టీ' నాయకులు శాప్? కార్యాలయంలో హింసకు పాల్పడటం దిగ్భ్రాంతికరం. ఇటువంటి అనాగరిక ప్రవర్తనను ప్రతి ఒక్కరూ ఖండించాలి"– టీడీపీ మంత్రులు .దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్ష : రాజకీయ వివాదాల్లోకి ఉద్యోగులు, టీచర్లను లాగడం సరికాదని ఏపీ సెక్రటెరియట్ అసోసియేషన్ మండిపడింది. ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం, రాజకీయ పార్టీలపై ఉంటుందని స్పష్టం చేసింది. రాజకీయ ముసుగులో ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఏపీటీఎఫ్? డిమాండ్ చేసింది. భవిష్యత్తులో గురువుల జోలికి రావాలంటేనే భయపడేలా ఉపాధ్యాయ భద్రత చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరింది.

'అసలు డీఎస్సీ అంటే నీకు అర్థం తెలుసా' జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్



ప్రకాశం, సెప్టెంబర్ 22: డీఎస్సీపై ఓ క్రిమినల్ ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాజకీయ పార్టీ ముసుగులో క్రిమినల్ రాజకీయం చేస్తున్నార న్నారు. నిన్న(సోమవారం) విజయవాడలో టీచర్లపై దాడి జరిగిన సంఘటన దారుణ మన్నారు. వైసీపీకి చెందిన గూండాలు ధర్నాలో పాల్గొన్నారని తెలిపారు. గతంలో భూ దోపిడీ, మైనింగ్ కేసుల్లో ఉన్నవారు నిన్న పాల్గొన్నార న్నారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా పాలన చేయాలని చేస్తున్నామని చెప్పారు. 'జగన్.. నీకు అసలు సిగ్గు ఉందా.. డీఎస్సీ గురించి మాట్లాడే అర్హత ఉందా. అసలు డీఎస్సీ అంటే నీకు అర్థం తెలుసా' అంటూ ఫైర్ అయ్యారు. తాము సిస్టమాటిక్‌గానే డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు.వైసీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్ లో ఎప్పుడూ లేని విధంగా అవినీతి చేశారని మంత్రి ఆరోపించారు. అతి తక్కువ సమయం లో తమ నాయకుడు లోకేశ్‌కు కేంద్ర స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. దాన్ని తట్టుకోలేకే లోకేశ్‌పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ చేస్తున్న ఆరోపణలన్నీ అసత్యమని నిరూపించా మన్నారు. నిన్న జరిగిన సంఘట నలో నిందితులను వదిలి పెట్టమని.. చర్యలు తప్పవు మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చ రించారు. (మంగళవారం) ఒంగోలులో ది ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిట ెడ్ కార్యాలయాన్ని మంత్రి డోలా శ్రీబాలా వీరాంజనేయ స్వామితో కలిసి అచ్చెన్నాయుడు ప్రారంభిం చారు. బ్యాంకులు గ్రామీణ ప్రాంతాలను ఆర్థికంగా బలపరుస్తూ వస్తున్నాయ ని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో సహకార బ్యాంకులకు ఎన్నికలు కూడా పెట్టలేదని.. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి కార్యక్రమాలు చేస్తూ, సహకార బ్యాంకులను దోచుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దోపిడీని అరికట్టామని తెలిపారు. కమర్షియల్ బ్యాంక్‌లు పద్ధతి ప్రకారం ఖర్చు పెడతాయని.. ఆ మాదిరిగానే సహకార బ్యాంకులను కూడా ఆన్‌లైన్ చేసి అవినీతిని అరికట్టామని అన్నారు. ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో వచ్చిందని.. చాలా ప్రాంతాల్లో కరవు వచ్చిందన్నారు. ఈనెల 30న కరవు ప్రాంతాలను వెల్లడించే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఉగ్ర నరసింహారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎబ్యాంక్ చైర్మన్ సీతారామయ్య హాజరయ్యారు.

ఏపీలో 196 ఏఎస్‌వో ఖాళీ భర్తీకి నోటిఫికేషన్ విడుదల

అమరావతి, సెప్టెంబర్ 22:

ఆంధ్రప్రదేశ్‌పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీనిద్వారా 196 ఖాళీలను భర్తీ చేయనుంది. అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 13 నుంచి ప్రారంభం కానుంది. నవంబర్ 2 వకు కొనసాగుతుంది. పోస్టులుఏపీ ఎకనామిక్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్ సర్వీస్. మొత్తం 196 పోస్టులను నింపనుంది.అర్హతలుఅభ్యర్థులు స్టాటిస్టికల్ సబ్జెక్టుతో డిగ్రీ ఉత్తీర్ణులైనవారు అర్హులు. స్టాటిస్టికల్ ఒక సబ్జెక్టుగా మ్యాథమెటిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులతో డిగ్రీ చదివినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.ఎంపికసింగిల్ లెవల్ కంప్యూటర్ బేస్డ్ రిటన్ టెస్ట్ , కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారు. రాత పరీక్ష పేపర్-1లో 150 (జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీ) ప్రశ్నలు, 150 మార్కులు, పేపర్-2లో 150 (ఎకనామిక్స్, అకౌంటింగ్, కంప్యూటర్స్ అండ్ స్టాటిస్టిక్స్) ప్రశ్నలు, 150 మార్కులు ఉంటాయి.ఎంపికైనవారికి నెలకు జీతం రూ. 37,640 -- 1,15,500 వరకు ఉంటుంది.

అంత అన్యాయం జరిగితే పోలీసులు ఎందుకు రాలేదు.



చాలా కాలం తర్వాత టాలీవుడ్ మాస్ హీరో రవితేజ కెరీర్ మలుపు

తిప్పిన సినిమా ఇరుముడి. కొన్నాళ్లుగా సరైన హిట్టు కోసం ఎదురుచూస్తున్న ఈ హీరోకు ఈ మూవీ సరైన బ్రేక్ ఇచ్చిందనే చెప్పాలి. రవితేజ కథానాయకుడిగా, శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇరుముడి' చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 200 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. థియేటర్లలోనే కాకుండా ఇటీవల ఓటీటీలోనూ అదుగుపెట్టిన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా అలరిస్తోంది. అయితే, సినిమాలో ఊరి నేపథ్యంలో అంత పెద్ద క్రైమ్ యాంగిల్ జరిగినా, ఎక్కడా పోలీసుల ఇన్వెస్టిగేషన్ లేదా ఎస్సై ఎంక్వైరీ పాత్రలు కనిపించకపోవడంపై సోషల్ మీడియాలో ట్రోల్స్, ప్రశ్నలు మొదలయ్యాయి. దీనిపై దర్శకుడు శివ నిర్వాణ స్పందిస్తూ ట్రోలర్స్‌కు దిమ్మతిరిగే వివరణ ఇచ్చారు. సినిమాలో పోలీస్ లేయర్‌ను కావాలనే పక్కన పెట్టానని శివ నిర్వాణ స్పష్టం చేశారు."ఒకవేళ సీన్‌లోకి ఎస్సై వచ్చి ఎంక్వైరీ మొదలుపెడితే, ప్రేక్షకులు పాత్రల తాలూకు అంతర్మథనం, వారి భావోద్వేగ ప్రయాణాన్ని ఆస్వాదించడం మానేస్తారు. 'నేరం వెనుక ఎవరున్నారు? పోలీసులు ఎప్పుడు పట్టుకుంటారు?' అనే క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కోణంలోనే ఆలోచించడం మొదలుపెడతారు. దీంతో కథలోని అసలు ఎమోషన్ దెబ్బతింటుంది" అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, సినిమాలో నేరాలకు కారణమైన వ్యక్తి పలుకుబడి ఉన్న ఎమ్మెల్యే అని, అతడు పోలీసులను రాకుండా తన అధికారాన్ని ఉపయోగించాడా లేదా అనే లీగల్ ప్రొసీజర్ మొత్తాన్ని 2 గంటల 20 నిమిషాల నిడివిలో చూపించడం అసాధ్యమని తెలిపారు.తాను ఈ సినిమా ద్వారా ప్రేక్షకులకు ఒక స్వచ్ఛమైన భావోద్వేగాన్ని అందించాలనుకున్నానని, క్రైమ్ డ్రామాగా మార్చి లీగల్ అంశాలతో ఆడియన్స్ దృష్టిని పక్కదారి పట్టించడం ఇష్టం లేకే పోలీస్ సీన్లను ఉద్దేశపూర్వకంగానే దూరంగా ఉంచినట్లు ఆయన వెల్లడించారు. కథలోని ఎమోషనల్

నడవలేని స్థితిలో బెడ్ పై ఢీ ఫేమ్ పండు మాస్టర్



బుల్లితెరపై తన మార్క్ డ్యాన్స్‌తో, కామిడీతో వ ం చి గుర్తింపు తెచ్చుకున్న 'ఢీ' ఫేమ్ పండు (పండు మాస్టర్) ఇటీవల ఒక ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఆయన రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమించడంతో వైద్యులు రెండు కాళ్లకు ఆపరేషన్ కూడా చేశారు. ప్రస్తుతం ఆయన కదల్లేని స్థితిలో బెడ్డుపైనే విశ్రాంతి తీసుకుంటున్నారు. మళ్లీ స్టేజ్‌పై మునుపటిలా డ్యాన్స్ స్టెప్పులు వేయడానికి ఆయనకు ఇంకా కొన్ని నెలల సమయం పట్టేలా కనిపిస్తోంది.ఈ క్రమంలో పండుకు ఉపాధి లేదా ఆదాయ మార్గం తాత్కాలికంగా ఆగిపోయింది. సాధారణంగా బుల్లితెర కళాకారులకు ప్రాజెక్ట్‌లు ఉన్నప్పుడే ఆదాయం వస్తుంది. నిలబడే పరిస్థితి లేకపోవడంతో పండుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఏర్పడింది. అందుకే ఆయన సొంతంగా ఒక యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటివరకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అభిమానులను అలరించిన పండు, ఇకపై తన హెల్త్ అప్‌డేట్స్, వ్యక్తిగత విషయాలు, ఇతర విశేషాలను యూట్యూబ్ ద్వారా పంచుకోనున్నారు.బెడ్డు మీద నుంచే ఒక ప్రత్యేక వీడియోను షూట్ చేస్తూ -- "ఇన్నాళ్లూ నన్ను ఎంతో ఆదరించారు. ఇప్పటివరకు ఇన్‌స్టాలో ఎంటర్‌టైన్ చేశాను. ఇకపై నా అప్‌డేట్స్ అన్నీ యూట్యూబ్‌లోనే ఇస్తాను. నా కొత్త ఛానెల్‌ని సబ్‌స్క్రైబ్ చేసుకుని నాకు సపోర్ట్ చేయండి" అని అభిమానులను, నెటిజన్లను వేడుకున్నారు.'ఢీ' షోలో ఒక సాధారణ డ్యాన్సర్‌గా ప్రయాణం మొదలుపెట్టిన పండు, తన ప్రతిభతో కొరియోగ్రాఫర్‌గా ఎదిగాడు. ముఖ్యంగా 'నక్కిలీసు గొలుసు' పాటతో ఆయన క్రేజ్ రాత్రికి రాత్రే పెరిగిపోయింది. ఆ తర్వాత జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి పలు పాపులర్ షోలు, పండుగ ఈవెంట్లలో పాల్గొంటూ మంచి అభిమానాన్ని సంపాదించుకున్నాడు.పండు ప్రమాదానికి గురైన విషయం తెలిసి 'ఢీ' టీమ్‌తో పాటు యాంకర్ సుమ వంటి ప్రముఖులు కూడా ఆయనకు అండగా నిలిచారు. ఇటీవల ప్రారంభమవుతున్న కొత్త 'ఢీ' నీజన్‌లో పండు లేకపోవడం ఆయన అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. ఏది ఏమైనా, పండు త్వరగా కోలుకొని మళ్లీ డ్యాన్స్ ఫ్లోర్‌పైకి రావాలని ఆకాంక్షిస్తూ, ఆయన కొత్త యూట్యూబ్ ఛానెల్‌కి అభిమానులు భారీగా సపోర్ట్ అందిస్తున్నారు.

ఆ కండిషన్‌తోనే బిగ్ బాస్ కు వెళ్లా.. ఒక్క రూపాయి కూడా రాలేదు.



బాలీవుడ్‌లో తన డాన్స్, గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నోరా ఫతేహి.. ప్రస్తుతం భారతీయ నినీ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. కెనడాకు చెందిన ఈ ముద్దుగుమ్మ డాన్స్ పెర్ఫార్మెన్స్‌తో పాటు మ్యూజిక్ ఆల్బమ్స్, సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా భారీ క్రేజ్ సంపాదించుకున్నారు. అయితే నేడు స్టార్‌గా కొనసాగుతున్న నోరా ప్రయాణం అంత సులభంగా సాగలేదు. కెరీర్ ప్రారంభంలో ఆర్థిక ఇబ్బందులు, అవకాశాల కోసం ఎదురుచూపులు, పారితోషికం చెల్లింపుల విషయంలో ఎదురైన సమస్యలను ఆమె స్వయంగా వెల్లడించారు.

ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న నోరా ఫతేహి తన కెరీర్ ప్రారంభ దశకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కొన్ని ప్రాజెక్టులు, పాటల్లో పనిచేసినప్పటికీ తనకు రావాల్సిన పారితోషికం పూర్తిగా అందలేదని ఆమె తెలిపారు. తాను పనిచేసిన ప్రాజెక్టులకు సంబంధించిన చెల్లింపులు ఏజెన్సీలకు చేశామని కొందరు నిర్మాతలు చెప్పేవారని, అయితే చివరకు తన చేతికి మాత్రం డబ్బులు వచ్చేవి కావని నోరా పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే ఆమెకు 'బిగ్ బాస్' నుంచి అవకాశం వచ్చిందని చెప్పారు.ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న నోరా ఫతేహి తన కెరీర్ ప్రారంభ దశకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కొన్ని ప్రాజెక్టులు, పాటల్లో పనిచేసినప్పటికీ తనకు రావాల్సిన పారితోషికం పూర్తిగా అందలేదని ఆమె తెలిపారు. తాను పనిచేసిన ప్రాజెక్టులకు సంబంధించిన చెల్లింపులు ఏజెన్సీలకు చేశామని కొందరు నిర్మాతలు చెప్పేవారని, అయితే చివరకు తన చేతికి మాత్రం డబ్బులు వచ్చేవి కావని నోరా పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే ఆమెకు 'బిగ్ బాస్' నుంచి అవకాశం వచ్చిందని చెప్పారు.తొలినాళ్లలో రియాలిటీ షోలపై తనకు పెద్దగా ఆసక్తి ఉండేది కాదని నోరా వెల్లడించారు. అందుకే బిగ్ బాస్ నిర్వాహకులు సంప్రదించినప్పుడు మొదట తాను ఆ ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పారు. అయితే షో ద్వారా లభించే పారితోషికం గురించి తెలుసుకున్న తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు నోరా తెలిపారు. అదే సమయంలో బిగ్ బాస్ వంటి భారీ



నాని ది ప్యారడైజ్‌కు గ్రీన్ సిగ్నల్.. టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతి

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ ది ప్యారడైజ్ పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ చిత్రబృందం ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేస్తోంది. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ది ప్యారడైజ్ సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో సినిమా విడుదల సమయంలో సాధారణ టికెట్ ధరల కంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ప్రత్యేక ప్రీమియర్ షోకు కూడా పెంచిన ధరలను వర్తింపజేసేందుకు ప్రభుత్వం అనుమతించినట్లు తెలుస్తోంది.


సెప్టెంబర్ 23న మల్టీప్లెక్స్‌లలో నిర్వహించనున్న ప్రత్యేక ప్రీమియర్ షోకు టికెట్ ధరను రూ.400 వరకు పెంచుకునేందుకు అనుమతి లభించింది. అదే విధంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ప్రీమియర్ షో టికెట్ ధరను రూ.300 వరకు పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించినట్లు సమాచారం. దీంతో 'ది ప్యారడైజ్' ప్రీమియర్ షోను ముందుగానే వీక్షించాలనుకునే అభిమానులకు టికెట్ ధరలు సాధారణ రోజులతో పోలిస్తే ఎక్కువగా ఉండనున్నాయి. సినిమా విడుదలైన తర్వాత కూడా టికెట్ ధరల పెంపు కొనసాగనుంది. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 3 వరకు మొత్తం 10 రోజుల పాటు పెంచిన టికెట్ ధరలను అమలు చేసేందుకు అనుమతి ఇచ్చింది ఏపీ సర్కార్.ఈ పది రోజుల వ్యవధిలో థియేటర్లలో రోజుకు 5 షోలు నిర్వహించుకునేందుకు అనుమతి లభించినట్లు సమాచారం. మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లకు వేర్వేరు ధరల పెంపును ప్రభుత్వం అనుమతించింది. మల్టీప్లెక్స్‌లలో: ఒక్కో టికెట్‌పై రూ.75 అదనంగా, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో: ఒక్కో టికెట్‌పై రూ.50 అదనంగా పెంచారు. కాగా ది ప్యారడైజ్ పై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. విభిన్నమైన కథాంశంతో ఈ సినిమా రూపొందుతున్న నేపథ్యంలో

ఆ నటుడికి జరిగిన యాక్సిడెంట్ నా జీవితాన్ని మార్చేసింది



టాలీవుడ్ ఇండస్ట్రీలో దశాబ్దాలుగా తనదైన నటనతో అలరిస్తున్న విలక్షణ నటుడు రాజేంద్ర ప్రసాద్. ఇప్పటికీ వరుస చిత్రాల్లో కీలకపాత్రలు పోషిస్తున్నారు. తెలుగు సినీ నటులు రాజేంద్ర ప్రసాద్, దివంగత నూతన ప్రసాద్‌లకు 1980ల మధ్యలో జరిగిన ఓ విషాదకరమైన కారు ప్రమాదం వివరాలను రాజేంద్ర ప్రసాద్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. "బామ్మ మాట బంగారు బాట" అనే సినిమా చిత్రీకరణ సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో నూతన ప్రసాద్ తీవ్రంగా గాయపడి, జీవితాంతం పక్షవాతానికి గురయ్యారు. రాజేంద్ర ప్రసాద్ మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన తీరును రాజేంద్ర ప్రసాద్ వివరించారు. కారులో రాజేంద్ర ప్రసాద్ డ్రైవింగ్ సీట్‌లో, నూతన ప్రసాద్ వెనుక సీట్‌లో కూర్చుని ఉన్నారు. ఒక సన్నివేశం కోసం కారును క్రేన్ సహాయంతో పైకి లేపుతుండగా, క్రేన్ నుంచి ఐరన్ చైన్ లింక్ అనుకోకుండా ఊడిపోయింది. దీంతో కారు అదుపు తప్పి కిందకు దూసుకుపోయింది. ఈ ఘటన క్షణాల్లో జరిగిందని, కారు కింద పడే క్రమంలో నూతన ప్రసాద్ వెనుక సీటులో ఉండటం వల్ల ఆయన తల, కింది భాగం గట్టిగా నొక్కుకుపోయాయని రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. దీనివల్ల నూతన ప్రసాద్ వెన్నెముకకు తీవ్రమైన గాయం తగిలి, రెండు కాళ్లు పార్యలైజ్ అయ్యే పరిస్థితి ఏర్పడిందని వివరించారు.అదే సమయంలో, రాజేంద్ర ప్రసాద్‌ను ప్రమాదం తర్వాత కారులో నుంచి బయటికి తీస్తుండగా, ఆయనకు పెద్దగా దెబ్బలు తగలలేదని గుర్తించారు. నూతన ప్రసాద్ మాత్రం "నేను నడవలేకపోతున్నాను, నన్ను పట్టుకెళ్లండి" అని చెప్పినట్లు రాజేంద్ర ప్రసాద్ గుర్తు చేసుకున్నారు. ఈ ప్రమాదం జరిగిన మరుసటి రోజు ఓ వార్తాపత్రికలో "హీరో రాజేంద్ర ప్రసాద్‌కు తీవ్ర గాయాలు, నూతన ప్రసాద్‌కు స్వల్ప గాయాలు" అనే హెడ్‌లైన్స్‌తో వార్తలు వచ్చాయని రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. అయితే, వాస్తవానికి నూతన ప్రసాద్‌కే తీవ్రమైన గాయాలయ్యాయని, ఆయన ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిందని రాజేంద్ర ప్రసాద్

అందుకే విడాకులు.. షాకింగ్ కామెంట్స్ చేసిన స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్.



డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా మన రోజువారీ జీవితంలో భాగంగా మారిపోయాయి. అయితే టెక్నాలజీ ఎంత దగ్గర చేస్తుందో.. అంతే దూరం కూడా చేస్తోందనే చర్చ ఎక్కువగా వినిపిస్తోంది. ముఖ్యంగా భార్యాభర్తలు, ప్రేమికులు, కుటుంబ సభ్యుల మధ్య విషయాలకు కూడా సోషల్ మీడియా అడ్డంగా మారిందని చాలా మంది వాపోతున్నారు. ఇదే అంశంపై నటి కాజల్ అగర్వాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తాజాగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో చాలామంది జంటలు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి కూడా తగినంత సమయం కేటాయించడం లేదని ఆమె అన్నారు. ఒకే చోట కూర్చున్నప్పటికీ ఫోన్లలో సోషల్ మీడియా స్క్రోలింగ్ చేయడం, మెసేజ్‌లు చూడటం, ఇతర డిజిటల్ కంటెంట్‌లో మునిగిపోవడం వల్ల నిజమైన మాటలు తగ్గిపోతోందని కాజల్ అగర్వాల్ పేర్కొంది. అలాగే ఇటీవల విడాకులు పెరిగిపోవడం పై కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ..బిందాస్ మూవీ హీరోయిన్ ఇప్పుడు ఎలా ఉందో చూస్తే మతిపోవాల్సిందే.. ఇప్పుడు ఎలా ఉందంటేడిస్నర్‌కు కలిసి వెళ్లిన సమయంలో కూడా ఫోన్‌ను పక్కన పెట్టకుండా స్క్రీన్‌పైనే దృష్టి పెట్టడం వల్ల పార్ట్నర్స్ మధ్య ఉండాల్సిన అనుబంధం, పరస్పర అవగాహన దెబ్బతినే అవకాశం ఉందని కాజల్ అన్నారు. ఈ సందర్భంగా కాజల్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలను కూడా పంచుకున్నారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.